తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
ఎడిటర్: గడ్డం నాగరాజు గౌడ్
94949 23460

https://epaper.tharangalu.in
RNI. TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
బుధవారం
13 మే 2026
సంపుటి 03
సంచిక 215
పేజీలు 8
వెల రూ.5.00

Published From : Hyderabad,Circulated:Telangana,Andhrapradesh
Epaper: www.tharangalu.in.com




## నీట్ ప్రవేశ పరీక్ష రద్దు

- పేపర్ లీక్ వ్యవహారంతో ఎన్‌టిఎ నిర్ణయం
- సిబిఐ విచారణకు ఆదేశించినట్లు వెల్లడి

న్యూఢిల్లీ,మే12తరంగాలు ప్రతినిధి, : జాతీయ అర్హత పరీక్ష నీట్ యూజీ–2026ను రద్దు చేసారు. పేపర్ లీక్ ఆరోపణలు రావడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. నీట్ పరీక్షకు సంబంధించిన ప్రశ్నపత్రం రాజస్థాన్‌లో లీకైనట్లు వచ్చిన వార్తలు పెనుదుమారం రేపాయి. ఈ నేపథ్యంలో జాతీయ పరీక్ష సంస్థ (ఎన్‌టీఏ) కీలక నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా మే 3న జరిగిన నీట్ పరీక్షను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. త్వరలోనే కొత్త పరీక్ష తేదీలను వెల్లడిస్తామని తెలిపింది. విద్యార్థుల ప్రయోజనాలు, జాతీయ పరీక్షా వ్యవస్థపై ఉన్న విశ్వాసాన్ని కాపాడేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎన్‌టీఏ వెల్లడించింది. కొత్త పరీక్ష కోసం విద్యార్థులు మళ్లీ రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిన అవసరం లేదని, పరీక్ష ఫీజు చెల్లించనక్కర్లేదని తెలిపింది. పరీక్ష తేదీలను నిర్ణయించిన తర్వాత

➢ మిగతా 2వ పేజిలో..

# సజావుగా వరి, మొక్కజొన్న కొనుగోళ్లు

- ధాన్యం సేకరణలో నిర్లక్ష్యం సహించం
- ధాన్యం వెంటనే లారీల్లో తరలించాల్సిందే
- అవసరమైతే పోలీస్ సాయంతో ధాన్యం సేకరణ
- లారీలు పంపకుంటే క్రిమినల్ కేసులు పెట్టండి
- కలెక్టర్లకు సిఎం రేవంత్ రెడ్డి స్పష్టమైన ఆదేశాలు



హైదరాబాద్,మే12తరంగాలు ప్రతినిధి, ధాన్యం సేకరణ, మొక్కజొన్న కొనుగోళ్ల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ధాన్యం లోడ్ తరలించేందుకు ఒప్పందం మేరకు సరిపడా లారీలను అందుబాటులో ఉంచని కాంట్రాక్టర్లను ఉపేక్షించొద్దని.. అవసరమైతే అలాంటి వారిపై క్రిమినల్ కేసులకు వెనకాడవద్దని ముఖ్యమంత్రి ఆదేశించారు. మొక్కజొన్న పంట ఎక్కువగా వచ్చే జిల్లాల కలెక్టర్లు కొనుగోళ్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎక్కడా రైతులకు ఇబ్బందులు కలగొద్దని తెలిపారు. అవసరమైన చోట పోలీస్ సహాయం తీసుకుని కలెక్టర్లు ధాన్యం సేకరణ సాఫీగా జరిగేలా చూడాలని సూచించారు. మంగళవారం.. జిల్లా కలెక్టర్లతో సీఎం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రంలో మొక్కజొన్న కొనుగోలు, వరి ధాన్యం సేకరణపై జిల్లా కలెక్టర్లతో ముఖ్యమంత్రి సమీక్ష చేశారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సీఎం ఆదేశించారు. అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి కొనుగోళ్ల తీరును పరిశీలించాలని.. గన్ని బ్యాగులు, హమాలీల కొరత లేకుండా చూసుకోవాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటి కప్పుడు గోడౌన్స్‌కు తరలించాలని అన్నారు. ధాన్యం తరలింపునకు అవసరమైన వాహనాలను అందుబాటులో ఉండేలా చూడాలని రవాణా శాఖ కమిషనర్‌కు ఆదేశాలు జారీ చేశారు. సమస్య తీవ్రతను గుర్తించి జిల్లా కలెక్టర్లు సరైన చర్యలు తీసుకోవాల్సిందే అని.. ప్రతి అధికారి జవాబుదారీ తనంతో వ్యవహరించాల్సిందే అని తేల్చిచెప్పారు. నిర్లక్ష్యం వహిస్తే కలెక్టర్లపై చర్యలకు ప్రభుత్వం వెనకాడదని హెచ్చరించారు. గోడౌన్స్ సమస్య ఉన్న ప్రాంతాల్లో అవసరాన్నిబట్టి తాత్కాలిక ఏర్పాట్లు చేసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. రైతుబజార్లు, ఫంక్షన్ హాల్స్‌ను ఎంగేజ్ చేసి ధాన్యాన్ని తరలించాలన్నారు. వెసులుబాటు ఆధారంగా అక్కడినుంచి గోడౌన్స్‌కు తరలించేలా ప్రణాళికలుండాలని తెలిపారు. కొనుగోళ్లపై ఎప్పటికప్పుడు సీఎస్‌కు పోర్ట్ పంపించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ధాన్యం లోడింగ్‌లో జాప్యం జరగకుండా స్థానికంగా ఉన్న హమామీలను

➢ మిగతా 2వ పేజిలో..



## బిఆర్ఎస్ ముఖ్యనేతలతో కెసిఆర్ భేటీ

**పార్టీ సంస్థాగత నిర్మాణంపై ప్రధానంగా దృష్టి**

గజ్వేల్,మే12 తరంగాలు ప్రతినిధి, బీఆర్ఎస్ ముఖ్య నేతలతో పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ భేటీ దాదాపు ఆరు గంటలుగా కొనసాగింది. ఎర్రవల్లి ఫామ్ హౌస్‌లో కేసీఆర్ వివిధ అంశాలపై పార్టీ నేతలతో సుదీర్ఘంగా చర్చించారు. ప్రధానంగా పార్టీ సంస్థాగత నిర్మాణం, సభ్యత్వ నమోదు పక్రియ, పార్టీ ఇన్‌ఛార్జ్‌ల నియామకం సహా పార్టీ బలోపేతం వంటి ముఖ్యమైన విషయాలపై కేసీఆర్ అధ్యక్షతన చర్చ జరిగినట్లు సమాచారం. ఈ సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సహా పార్టీ ప్రధాన కార్యదర్శులు, మండలి, శాసనసభా పక్షాల ఉపనాయకులు పాల్గొన్నారు. అలాగే అసెంబ్లీ డిప్యూటీ ఎ÷–లోర్ లీడర్లు హరీశ్ రావు, సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, శాసన మండలి ఫ్లోర్ లీడర్ సిరికొండ మధుసూదనాచారి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్లు

➢ మిగతా 2వ పేజిలో..

## దేశంలో తగినన్ని ఇంధన నిల్వలు

**ప్రస్తుతానికి లోటు లేదన్న కేంద్రమంత్రి**

న్యూఢిల్లీ,మే12తరంగాలు ప్రతినిధి, దేశంలో ఇంధన సరఫరాకు ఎలాంటి సమస్య లేదని, తగినన్ని క్రూడాయిల్ నిల్వలు ఉన్నాయని కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురి అన్నారు. సీఐఐ వార్షిక వాణిజ్య సదస్సులో మంగళవారంనాడు ఆయన మాట్లాడుతూ, భారతదేశంలో ప్రస్తుతం 69 రోజులకు సరిపడా క్రూడాయిల్, ఎల్ఎన్‌జీ నిల్వలు, 45 రోజులకు సరిపడా ఎల్‌పీజీ నిల్వలు ఉన్నాయని తెలిపారు. పశ్చిమాసియా సంక్షోభం నేపథ్యంలో డిమాండ్‌కు అనుగుణంగా, నిరంతరాయ సరఫరాకు వీలుగా ప్రభుత్వం ఎల్‌పీజీ ఉత్పత్తిని రోజుకు 35,000–36,000 టన్నుల నుంచి 54,000 టన్నులకు పెంచిందని హర్దీప్ సింగ్ పురి చెప్పారు. ఎల్‌పీజీ సరఫరాలో ఎలాంటి సమస్యలు లేవన్నారు. సంక్షోభాన్ని బాధ్యతాయుతంగా ఎదుర్కొంటున్నామని, ఎక్కడా ఎలాంటి డ్రై–ఔట్లు లేవని చెప్పారు. ఇంధన సరఫరా గొలుసు

➢ మిగతా 2వ పేజిలో..




## అస్సాం ముఖ్యమంత్రిగా హిమంత బిశ్వశర్మ...

- ప్రమాణ కార్యక్రమానికి ప్రధాని హాజరు
- ముఖ్యమంత్రుల్లో చంద్రబాబు రాక

➢ మిగతా 2వ పేజిలో..

# జూన్ 2న రెండో విడుత ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ

- రెండోవిడతపై 21న కేబినేట్‌లో ఖరారు చేస్తాం
- స్పెషల్ డ్రైవ్ ద్వారా డబుల్ ఇళ్లు పంపిణీ
- అధికారులతో సమీక్షించిన మంత్రి పొంగులేటి



హైదరాబాద్,మే12తరంగాలు ప్రతినిధి, రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జూన్ 2న ఇందిరమ్మ ఇళ్ల రెండో విడత పంపిణీ ప్రారంభించనున్నట్లు తెలంగాణ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమాన్ని ఆదిలాబాద్‌లో ప్రారంభిస్తామని చెప్పారు. మంగళవారం గృహనిర్మాణశాఖ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల విధివిధానాలను ఈనెల 21న జరిగే మంత్రివర్గ సమావేశంలో ఖరారు చేస్తామని పొంగులేటి చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం స్థలాలు గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను లబ్దిదారులకు ఇచ్చేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలన్నారు. హైదరాబాద్‌లో స్థలాలు ఉన్నవారికి ఈ నెలాఖరులోపు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని చెప్పారు. ప్రభుత్వ భూముల అన్యాక్రాంతంపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. రాష్ట్రంలో పేదల సొంత ఇంటి కలను సాకారం చేయడానికి సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తోందని పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మొదటి విడత ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కొలిక్కి వచ్చిన నేపథ్యంలో సీఎం రేవంత్ సూచన మేరకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవమైన జూన్ 2 వ తేదీన ఆదిలాబాద్ జిల్లాలో రెండో విడతను లాంఛనంగా ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. ఇందుకు సంబంధించిన విధివిధానాలపై ఈ నెల 21 వ తేదీన జరిగే మంత్రివర్గ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. హౌసింగ్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలకు చెందిన ఇన్ ఛార్జి మంత్రులు, జిల్లా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు, సైబరాబాద్, మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ల కమిషనర్లు, హౌసింగ్, రెవెన్యూ, ఫారెస్టు అధికారులతో మంత్రి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశాల్లో

➢ మిగతా 2వ పేజిలో..



## లక్షల మంది విద్యార్థుల కలలు కల్లలు

**నీట్ పరీక్ష రద్దుపై మండిపడ్డ రాహుల్**

న్యూఢిల్లీ,మే12తరంగాలు ప్రతినిధి, నీట్ ప్రశ్నాపత్రం లీక్ కారణంగా నీట్ పరీక్ష రద్దు కావడంపై ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కొన్ని లక్షల మంది కష్టాన్ని, కలల్ని బీజేపీ ప్రభుత్వం ఛిద్రం చేసిందని విమర్శించారు. ఇది కేవలం పరిపాలనా వైఫల్యం మాత్రమే కాదని, యువత భవిష్యత్తును కాలరాసే నేరమని ఆరోపించారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతాలో రాహుల్

➢ మిగతా 2వ పేజిలో..

జాతీయ దిన పత్రిక
తరంగాలు
THARANGALU DAILY NEWS
బుధవారం, 13 మే , 2026
GENERAL NEWS


## సజావుగా వరి, మొక్కజొన్న కొనుగోళ్లు

గుర్తించి వారితో పని చేయించుకోవాలని రేవంత్ తెలిపారు. ధాన్యం లోడ్ చేసిన వెంటనే రైతులకు రశీదు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. దగ్గరగా ఉన్న ప్రాంతాల్లో లారీల కొరత ఉంటే ట్రాక్టర్లు, ఇతర వాహనాలను వినియోగించాలని సూచించారు. అకాల వర్షాల సమయంలో ధాన్యం తడవకుండా అవసరమైన టార్పాలిన్లను రైతులకు అందుబాటులో ఉంచాలన్నారు. అకాల వర్షాల సమయంలో నష్టం జరగకుండా శాశ్వత పరిష్కారానికి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. వాతావరణ శాఖ సూచనల ఆధారంగా ఎప్పటికప్పుడు రైతులను అప్రమత్తం చేసేందుకు మండల స్థాయిలో ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని సీఎం ఆదేశించారు. వాతావరణ సూచనలను రైతులకు చేరవేసేందుకు ఒక ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రతి ఐకేపీ సెంటర్‌కు ఒక అధికారిని నియమించాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రతి రైస్ మిల్లు దగ్గర ఒక బాధ్యతాయుతమైన అధికారిని నియమించి పర్యవేక్షించాలన్నారు. మిషన్ మోడ్‌లో పనిచేస్తేనే సమస్యలు వేగంగా పరిష్కారమవుతాయని తెలిపారు. కలెక్టర్లు ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తేనే సమస్యలు తలెత్తవని.. ఏ సమస్య వచ్చినా కలెక్టర్లదే బాధ్యత అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తేల్చిచెప్పారు. వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## బీదర్ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం

సంగారెడ్డి,మే12 కర్ణాటకలోని బీదర్ సమీపంలో మంగళవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రహదారిపై వెళ్తున్న బైక్‌ను కర్ణాటక రోడ్డు రవాణా సంస్థకు చెందిన బస్సు ఢీ కొట్టింది. అనంతరం ఆర్టీసీ బస్సు బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఐదుగురు ప్రయాణికులు అక్కడికక్కడే మరణించారు. మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. అదే రహదారిపై వెళ్తున్న వాహనదారులు వెంటనే స్పందించి.. పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు వెంటనే ఘటన స్థలానికి చేరుకుని క్షతగాత్రులను బీదర్‌లోని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వారిలో నలుగురి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు వెల్లడించారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతుల్లో ఇద్దరు సంగారెడ్డి జిల్లా వాసులు ఉన్నారని పోలీసులు వివరించారు. బీదర్ నుంచి ఆర్టీసీ బస్సు హైదరాబాద్ వస్తుండగా ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు చెప్పారు. మృతదేహాలను స్వాధీనం చేసుకుని పోస్ట్‌మార్టం నిమిత్తం బీదర్ ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఈ ప్రమాదంపై మృతుల కుటుంబ సభ్యులకు పోలీసులు సమాచారం అందించారు.

## అస్సాం ముఖ్యమంత్రిగా హిమంత బిశ్వశర్మ

- ప్రమాణ కార్యక్రమానికి ప్రధాని హాజరు
- ముఖ్యమంత్రుల్లో చంద్రబాబు రాక

గౌహతి,మే12 అస్సాం ముఖ్యమంత్రిగా హిమంత బిశ్వశర్మ ప్రమాణస్వీకారం చేశారు.అస్సాంలో వరుసగా రెండోసారి సీఎం పదవిని చేపట్టిన తొలి భాజపా నేతగా హిమంత నిలిచారు. ఆయనతో పాటు మరో నలుగురు మంత్రులు ప్రమాణం చేశారు. ఉదయం 11.40 గంటలకు గువాహటిలోని వెటర్నరీ కాలేజీ ఫీల్డ్‌లో జరిగిన కార్యక్రమంలో గవర్నర్ లక్ష్మణ్ ప్రసాద్ ఆచార్య ఆయనతో ప్రమాణస్వీకారం చేయించారు. బిశ్వ శర్మతో పాటు బీజేపీ నుంచి ఇద్దరు, ఏజీపీ, బీపీఎఫ్ నుంచి ఒక్కొక్కరు మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. అస్సాంలో బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి రావడం ఇది వరుసగా మూడోసారి కాగా, అసోం ముఖ్యమంత్రిగా శర్మ పగ్గాలు చేపట్టడం రెండోసారి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్, పలువురు కేంద్ర మంత్రులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ సహా పలువురు ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉపముఖ్యమంత్రులు హాజరయ్యారు.

హిమంత బిశ్వ శర్మతో పాటు రామేశ్వర్ తేలి, అతుల్ బోరా, చరణ్ బోరో, అజంతా నియోగ్ మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో రాష్ట్రాభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని, కొత్త టీమ్‌తో కలిసి పూర్తి అంకితభావంతో పటిష్టమైన, మరింత అభివృద్ధి చెందిన, సుసంపన్నమైన అస్సాంను నిర్మిస్తామని శర్మ ప్రకటించారు. హిమంత బిశ్వ శర్మ తొలిసారి 2021లో సీఎంగా ప్రమాణ స్వీకారం చేసారు. బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఘనవిజయం సాధించి వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చింది. మొత్తం 126 స్థానాల్లో ఎన్డీయే 102 సీట్లు గెలుచుకుంది. బీజేపీ 82 సీట్లు దక్కించుకోగా, భాగస్వామ్య పార్టీలైన ఏజీపీ, బీపీఎఫ్ చెరో 10 సీట్లు గెలుచుకున్నాయి. కాంగ్రెస్ సారథ్యంలోని కూటమికి 19 సీట్లు వచ్చాయి. భాజపా ఒక్కటే 82 సీట్లు గెలుచుకోగా.. దాని కూటమి భాగస్వాములైన ఏజీపీ, బీపీఎఫ్ చెరో 10 సీట్లు దక్కించుకున్నాయి. దీంతో ఎన్డీఏ రాష్ట్రంలో వరుసగా మూడోసారి తమ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసింది. ఈ కార్యక్రమానికి ముందు వేదిక వద్ద ఓ వ్యక్తి అనుమానాస్పదంగా తచ్చాడుతున్నట్లు పోలీసులు గుర్తించారు. తనిఖీ చేయగా అతడి వద్ద తుటాలు లభ్యమయ్యాయి. వెంటనే అనుమానితుడిని బసిస్ట పోలీస్‌స్టేషన్‌కు తరలించి విచారణ చేపట్టామన్నారు. హిమంత ప్రమాణస్వీకార కార్యక్రమానికి పీఎం మోదీ సహా పలువురు కీలక నేతలు హాజరైన నేపథ్యంలో ఈ ఘటన చోటుచేసుకోవడం గమనార్హం.

## బిఆర్ఎస్ ముఖ్యనేతలతో కెసిఆర్ భేటీ

ఎల్.రమణ, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు. ఈ సందర్భంగా ఇప్పటి వరకు ఉన్న గ్రామ, మండల, జిల్లా స్థాయి కమిటీల రద్దుపైనా సుదీర్ఘ చర్చ కొనసాగినట్లు తెలుస్తోంది. ఈ కమిటీల స్థానంలో కొత్త కమిటీలను ఎన్నుకోవాలని కేసీఆర్ ఆదేశించినట్లు సమాచారం. కమిటీల్లో పార్టీ కోసం కష్టపడి పని చేసే యువతకు ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. రానున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ, జీహెచ్ఎంసీ ఎన్నికలపైనా నేతలతో కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. మరోవైపు ప్రధాని నరేంద్ర మోదీ ఇటీవల తెలంగాణ పర్యటనపైనా కేసీఆర్ ఆరా తీస్తున్నట్లు సమాచారం. బండి సంజయ్ కుమారుడి కేసు వ్యవహారం కూడా చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. ఈ అంశం గురించి కేసీఆర్‌కు బీఆర్ఎస్ నేత ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ వివరించినట్లు సమాచారం. కొత్తగా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంపైనా బీఆర్ఎస్ నేతలతో కేసీఆర్ చర్చించారు. అలాగే ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై బలంగా పోరాటాలు చేయాలని నేతలను కేసీఆర్ ఆదేశించినట్లు తెలుస్తోంది. ప్రధానంగా పార్టీ బలోపేతం, కొత్త కమిటీల నియామకంపై దృష్టి సారించారు.

## జూన్ 2న రెండో విడుత ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ



శాసనసభ స్పీకర్ ప్రసాద్ కుమార్, రంగారెడ్డి జిల్లా ఇన్ ఛార్జి మంత్రి శ్రీధర్ బాబు, హైదరాబాద్ ఇన్ ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి మహ్మద్ అజారుద్దీన్, శాసన మండలిలో చీఫ్ విప్ మహేందర్ రెడ్డి తదితర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ.. గత ప్రభుత్వం దూరదృష్టి లేకుండా హైదరాబాద్ నగరానికి దూరంగా డబుల్ బెడ్ రూం ఇండ్లను నిర్మించడం వల్ల జరిగిన నష్టం కళ్లముందే కనిపిస్తున్నదన్నారు. అటువంటి తప్పు పునరావృత్తం కాకుండా పేదలు ప్రస్తుతం నివసిస్తున్న ప్రాంతాలకు 5 నుంచి 8 కిలోమీటర్ల పరిధిలోనే ఇందిరమ్మ ఇండ్లను నిర్మించే విధంగా నియోజకవర్గాన్ని యూనిట్ గా తీసుకుని స్థలాలను గుర్తించి తగిన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఆనాటి ప్రభుత్వం నగరానికి 20 నుంచి 30 కిలోమీటర్ల దూరంలో 2 బిహెచ్ కె ఇండ్లను నిర్మించి హైదరాబాద్ నగరంలో నివసిస్తున్న వారికి కేటాయించడం వల్ల తమ జీవనోపాధికి ఇబ్బంది కలుగుతుందన్న ఉద్దేశ్యంతో ఇండ్లు తీసుకున్న లబ్ధిదారులు అక్కడ నివసించడానికి సంసిద్ధతం వ్యక్తం చేయడం లేదని క్షేత్ర స్థాయి పరిశీలనల్లో స్పష్టమైందన్నారు. ఈ అంశాన్ని ప్రధానంగా దృష్టిలో ఉంచుకుని ఏ నియోజకవర్గానికి సంబంధించి ఆ నియోజకవర్గంలోనే ప్రభుత్వ స్థలాలు, మురికివాడలు, భూదాన్, గతంలో వివిధ పథకాల కింద నిర్మించిన ఇళ్లు శిధిలావస్థలో ఉన్న ప్రాంతాలను గుర్తించి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు అవసరమైన

ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఈ విషయంలో ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యులను చేయాలని అధికారులను ఆదేశించారు. 2 బిహెచ్ కె ఇండ్లకు లబ్దిదారులను కేటాయించడానికి యుద్ధప్రాతిపదికన స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని మంత్రి పొంగులేటి అధికారులను ఆదేశించారు. ఇప్పటికే పూర్తి అయిన వాటికి, వివిధ నిర్మాణ దశల్లో ఉన్న వాటికి ఈ నెలాఖరు కల్లా లబ్దిదారులను గుర్తించాలని, అది కూడా ఆ కాలనీలకు అయిదు నుంచి ఎనిమిది కిలోమీటర్ల లోపు ఉన్న వారినే ఎంపిక చేయాలని స్పష్టం చేశారు. ఇప్పటికే నిర్మాణాలన్నీ పూర్తైన ఇండ్లలో లబ్దిదారులు ఉండేలా చూసేలా నిరంతరం పర్యవేక్షించా లన్నారు. ఈ కాలనీల్లో మంచినీరు, డ్రైనేజి, విద్యుత్ వంటి కనీస సౌకర్యాల కల్పనకు వేగవంతమైన చర్యలు తీసుకోవాలన్నారు. హైదరాబాద్ పరిధిలో ఇండ్ల స్థలాలు ఉండి అర్హులైన లబ్దిదారులకు ఈనెల చివరిలోగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా హౌసింగ్ ప్రాజెక్టు డైరక్టర్లు మరింత క్రియాశీలకంగా వ్యవహరించాలని, పనితీరు మెరుగుపడాలని అన్నారు. పిడిలు తమ పరిధిలో గతంలో నిర్మించిన జెన్ఎన్ యుఆర్ఎం, రాజీవ్ గృహకల్ప, వాంబే హౌసింగ్ కాలనీలన్నిటిని సందర్శించాలని స్పష్టంగా నిర్దేశిరచారు. అంగుళం ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమైనా కఠినంగా వ్యవహరిస్తామని మంత్రి పొంగులేటి హెచ్చరించారు. మల్కాజిగిరి నియోజకవర్గంలో యుఎల్ సి భూములు కోర్టు పరిధిలో ఉన్నప్పటికీ, నిబంనలకు విరుద్ధంగా కొంత భాగాన్ని రిజిస్ట్రేషన్ చేశారని , స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖరరెడ్డి సమావేశంలో మంత్రి దృష్టికి తీసుకుని రాగా వెంటనే సంబంధిత సబ్ రిజిస్ట్రార్?పై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ స్థలాలు ఆక్రమణలకు గురికాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. శాశ్వత భవనాలు లేని ఆర్డీవో, తహశీల్దార్, సబ్ రిజస్ట్రార్ కార్యాలయాలకు సొంత భవనాలను నిర్మించేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందని ఇందుకు సంబంధించి ప్రతిపాదనలు రూపొందించాలన్నారు. రెవెన్యూ, ఫారెస్టు సరిహద్దు వివాదాలకు ముగింపు పలికేలా రెండు శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

## లక్షల మంది విద్యార్థుల క లలు కల్లలు

గాంధీ ఓ ట్వీట్ చేశారు. దేశవ్యాప్తంగా 22 లక్షల మందికి పైగా విద్యార్థుల కష్టం, తల్లిదండ్రుల త్యాగాలు, ఎన్నో కుటుంబాల ఆశలు ఈ అవినీతి పాలన వల్ల నాశనమయ్యాయని రాహుల్ గాంధీ అన్నారు. కొంతమంది తండ్రులు అప్పులు చేశారని, తల్లులు తమ నగలు అమ్మారని, లక్షలాది మంది విద్యార్థులు రాత్రింబవళ్లు కష్టపడి చదివారని, అయితే పేపర్ లీకులు, ప్రభుత్వ నిర్లక్ష్యం, విద్యా వ్యవస్థలో అవినీతి వారికి శాపంలా మారాయని విమర్శించారు. ప్రతిసారి పేపర్ మాఫియా తప్పించుకుంటోందని, నిజాయతీగా చదివిన విద్యార్థులే శిక్ష అనుభవిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కష్టం కాదు.. డబ్బు, పరిచయాలే భవిష్యత్తును నిర్ణయిస్తే విద్యకు అర్థమేంటి? ప్రధాని చెప్పే అమృత కాలం దేశ యువతకు విష కాలంగా మారింది' అని రాహుల్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. విద్యా వ్యవస్థలో పారదర్శకత తీసుకురావాలని, పరీక్షల నిర్వహణలో కఠిన చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు

## దేశంలో తగినన్ని ఇంధన నిల్వలు

స్థిరంగా ఉందని స్పష్టం చేశారు. పశ్చిమాసియా సంక్షోభం నుంచి ఆర్థిక ఒత్తిళ్లను తగ్గించేందుకే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇటీవల తగిన సూచనలు చేసిన్టటు కేంద్ర మంత్రి చెప్పారు. ప్రధానమంత్రి గత ఆదివారంనాడు హైదరాబాద్‌లో తెలంగాణ బీజేపీ నిర్వహించిన సదస్సులో దేశ ప్రజలకు పలు సూచనలు చేశారు. పెట్రోల్, డీజిల్ వినియోగాన్ని తగ్గించుకోవాలని, సిటీల్లో మెట్రో రైల్ సేవలు, కార్‌పూలింగ్ సేవలను ఉపయోగించుకోవాలని, ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని పెంచాలని, పార్సిల్స్ కోసం రైల్వే సేవలు వినియోగించుకోవాలని, వర్క్ ఫ్రం హోంకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. విదేశీ మారక ద్రవ్య నిల్వలను కాపాడుకునేందుకు ఏడాది పాటు బంగారం కొనుగోళ్లు, విదేశీ ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని కోరారు.

## నీట్ ప్రవేశ పరీక్ష రద్దు

మళ్లీ అడ్మిట్ కార్డులు విడుదల చేస్తామని పేర్కొంది. ఇక, ప్రశ్నపత్రం లీకేజీ ఆరోపణలపై సీబీఐ దర్యాప్తు చేస్తున్నట్లు ఎన్‌టీఏ తెలిపింది. ఈనెల 3న జరిగిన నీట్ పరీక్షలో కెమిస్ట్రీ విభాగంలో వచ్చిన సుమారు 120కి పైగా ప్రశ్నలతో ఉన్న ఓ ప్రాక్టీసు పేపరును గుర్తించినట్లు రాజస్థాన్ అదనపు డీజీపీ విశాల్ బన్సాల్ వెల్లడించారు. ఈ మెటీరియల్ రాజస్థాన్‌లోని సికార్‌లో పరీక్షకు 42 గంటల ముందు వాట్సాప్‌లో అందుబాటులోకి వచ్చినట్లు గుర్తించారు. ఇందులోని సమాచారం.. నీట్ ప్రశ్నపత్రంలోని 600 మార్కుల ప్రశ్నలతో పోలి ఉండటం గమనార్హం. కొన్ని ప్రశ్నల్లోని జవాబుల క్రమం కూడా అచ్చం ఒకేలా ఉండడం పలు అనుమానాలకు తావిచ్చింది. ఆ ప్రాక్టీసు పేపరు కేరళలోని ఓ వైద్య కళాశాలలో చదువుతున్న ఎంబీబీఎస్ విద్యార్థికి చెందినదిగా దర్యాప్తులో వెల్లడైంది. ఆ వ్యక్తి ఈనెల 1న సికార్‌లోని తన స్నేహితుడికి ఈ మెటీరియల్ ఇచ్చాడని.. ఆ తర్వాత అది పీజీ వసతిగృహాలు, కోచింగ్ నెట్‌వర్క్‌లు, కెరీర్ కౌన్సిలర్లు, పరీక్షకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు చేరిందని అధికారులు తెలిపారు. ఆ మెటీరియల్‌లో ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీకి సంబంధించిన 300కు పైగా చేతిరాత ప్రశ్నలు ఉన్నాయని వెల్లడించారు. దీనిని విద్యార్థులకు రూ.20వేల నుంచి రూ.2 లక్షల వరకు విక్రయించారని, కొందరు అభ్యర్థుల నుంచి ముందుగానే రూ.30 వేలకు పైగా వసూలుచేశారని గుర్తించామని రాజస్థాన్ పోలీసు అధికారులు పేర్కొన్నారు. ఈ వ్యవహారానికి సంబంధించి ఇప్పటికే పలువురు అనుమానితులను పోలీసులు అరెస్ట్ చేశారు.

## పోక్సో కేసులో కుల ప్రసక్తి ఉండదు

- చట్టం అందరికీ ఒకేలా ఉంటుంది
- పొన్న వ్యాఖ్యలు ఆయన వ్యక్తిగతమన్న పిసిసి చీఫ్

హైదరాబాద్,మే12 తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ వాఖ్యలను టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఖండించారు. కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు భగీరథ్ కేసు వ్యవహారంలో మంత్రి పొన్నం చేసిన వ్యాఖ్యలు ఆయన వ్యక్తిగతమని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీకి లేదా ప్రభుత్వానికి పొన్నం వ్యాఖ్యలతో ఎలాంటి సంబంధం లేదని తేల్చిచెప్పారు. మంగళవారం గాంధీభవన్‌లో మహేశ్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. కులసంఘం మధ్యవర్తిత్వం, వివాహం ద్వారా ఇలాంటి తీవ్రమైన కేసులను పరిష్కరించుకోవాలని పొన్నం అన్నారని తెలిపారు. పొన్నం సూచనలను కాంగ్రెస్ ఖండిస్తోందని మహేశ్ గౌడ్ వ్యాఖ్యానించారు. మైనర్ల విషయంలో చట్టపరంగా ఇబ్బందులు తప్పవని చెప్పుకొచ్చారు. పోక్సో చట్టప్రకారం నిందితులకు కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. నేర పరిశోధనలో నిందితుడి కులం లేదా సామాజిక హోదాతో సంబంధం లేదని తెలిపారు. బండి సంజయ్ ఈ కేసులో కుల రాజకీయాలను తీసుకురావడం దురదృష్టకరమని అన్నారు. ఈ కేసులో ఎవరినీ వ్యక్తిగతంగా టార్గెట్ చేయాల్సిన అవసరం కాంగ్రెస్‌కి ఏమాత్రం లేదని స్పష్టం చేశారు. చట్టం తన పని తాను చేసుకుపోతుందని తేల్చిచెప్పారు. 'నారీ శక్తి' అని నినాదాలు చేసే బీజేపీ, ఇప్పుడు బాలికపై జరిగిన దాడి విషయంలో మౌనంగా ఉండటం దేనికి సంకేతం..? అని మహేశ్ గౌడ్ ప్రశ్నించారు. బాలిక కుటుంబ సభ్యులను భగీరథ్ బెదిరిస్తున్నట్లు వస్తున్న వార్తలపై ప్రభుత్వం దృష్టి పెట్టిందని అన్నారు. నిజమని తేలితే పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని తెలిపారు. ఈ కేసు విషయంలో ఎలాంటి రాజకీయ జోక్యం, కుల మతాల ప్రభావం లేకుండా పారదర్శకంగా విచారణ జరుగుతుందని స్పష్టం చేశారు. నిందితుడు ఎంతటి శక్తివంతుడైనా సరే, బాధితురాలికి తాము అండగా నిలుస్తామని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

## ఉదయనిధి మరోమారు అనుచిత వ్యాఖ్యలు

- సనాతన ధర్మంపై నోరు పారేసుకున్న డిఎంకె నేత
- ఉదయనిధి వ్యాఖ్యలపై మండిపడ్డ బిజెపి నేత

చెన్నై,మే12 తమిళనాడు మాజీ ఉప ముఖ్యమంత్రి, డీఎంకే నేత ఉదయనిధి స్టాలిన్ మరోసారి సనాతన ధర్మంపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. మూడేళ్ల క్రితం ఉదయనిధి సనాతన ధర్మంపై తీవ్ర వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. సనాతన ధర్మాన్ని డెంగ్యూ, మలేరియాతో పోల్చుతూ దానిని నిర్మూలించాలని వ్యాఖ్యానించారు. ఆ వ్యాఖ్యలపై దేశవ్యాప్తంగా తీవ్ర ఆగ్రహం వ్యక్తమైంది. పలువురు కోర్టులలో పిటిషన్లు కూడా వేశారు. తాజాగా, మంగళవారం మధ్యాహ్నం తమిళనాడు అసెంబ్లీలో కూడా ఉదయనిధి అదే తరహా వ్యాఖ్యలు చేశారు. సనాతన ధర్మాన్ని నిర్మూలించాలని అసెంబ్లీ వేదికగా ప్రసంగించారు. అసెంబ్లీ కొత్త స్పీకర్‌గా ఎన్నికైన జె.సి.డి. ప్రభాకర్‌ను అభినందిస్తూ చేసిన ప్రసంగంలో ఉదయనిధి స్టాలిన్ ఈ వ్యాఖ్య చేశారు. ఉదయనిధి వ్యాఖ్యలపై తమిళనాడు బీజేపీ నేత, మాజీ ఎమ్మెల్యే శ్రీనివాసన్ ఘాటుగా స్పందించారు. ఎన్నికల్లో ఓటమి ఎదురైనా ఆయన మారలేదని విమర్శించారు. డీఎంకే నిజంగా ఇదే సిద్ధాంతాన్ని నమ్మితే ఎన్నికల మేనిఫెస్టోలో ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు .హిందూ మతాన్ని నిర్మూలించడమే ఉదయనిధి స్టాలిన్, డీఎంకేల విధానమైతే, దానిని వారి ఎన్నికల మేనిఫెస్టోలో ఎందుకు ప్రస్తావించలేదని మండిపడ్డారు. ఎన్నికల ప్రచార సమయంలో ఉదయనిధి స్టాలిన్ సనాతన ధర్మం నిర్మూలన గురించి ఎందుకు మాట్లాడలేదు. ఎన్నికల ప్రచారం చివరి రోజున 'మేం హిందువులకు వ్యతిరేకం కాదు' అని స్టాలిన్ ఎందుకు చెప్పుకున్నారు' అని శ్రీనివాసన్ ప్రశ్నించారు.

## ప్రతిభ చాటుతున్న బీసీ సంక్షేమ స్కూళ్ల విద్యార్థులు

- టెన్త్‌లో ర్యాంకులు సాధించిన వారికి మంత్రి అభినందనలు
- 400 మంది విద్యార్థులకు పురస్కారాలు, మెమొంటోలు

విజయవాడ,మే12 టెన్త్ క్లాస్‌లో మంచి మార్కులు సాధించిన గురుకుల విద్యార్థులను మంత్రి సవిత సత్కరించారు. దాదాపు 400 మంది విద్యార్థులకు పురస్కారాలు, మెమొంటోలను అందజేశారు. టెన్త్ క్లాస్‌లో ఎంజేపీ గురుకుల పాఠశాల విద్యార్థిని, నంద్యాలకు చెందిన సాయి శ్రీ 596 మార్కులు సాధించింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రం అంతా బీసీ సంక్షేమ స్కూల్స్‌వైపే చూడ్డానికి కారణం ప్రిన్సిపాల్స్, సెక్రటరీస్, డైరెక్టర్లు అని అన్నారు. బీసీ సంక్షేమ స్కూళ్లలో చదివితే మంచి భవిష్యత్తు ఉంటుందని విద్యార్థులు నిరూపించారన్నారు. వేదిక మీద చాలామంది గవర్నమెంట్ స్కూళ్లలో చదువుకున్నవారే ఉన్నారన్నారు. 'తల్లిదండ్రులు మమ్మల్ని నమ్మి.. మీ బిడ్డలను బీసీ సంక్షేమ స్కూల్స్‌కు పంపించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు' అని మంత్రి అన్నారు. తల్లిదండ్రులు కోరుకున్న విధంగానే విద్యార్థులకు మంచి మార్కులు వచ్చాయని తెలిపారు. రోజుకి 20 గంటలు పేద ప్రజల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు పనిచేస్తున్నారని మంత్రి అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీ సంక్షేమ స్కూల్స్‌పై ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. అధికారంలోకి రాగానే డైట్ బిల్లు రూ.110 కోట్లను ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. మస్కిటో మెష్, ఇన్వెటర్స్, ఆర్వో ఎ÷-లాంట్స్, సన్న బియ్యం, 100 డేస్ యాక్షన్ ఎ÷-లాన్ వంటి సదుపాయాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. ఇంట్లో ఎంతమంది బిడ్డలు ఉంటే అంతమందికి 'తల్లికి వందనం' అందిస్తున్నామన్నారు. విద్యతో పాటు స్పోర్ట్స్ డెవలప్ చేసే దిశగా కృషి చేస్తున్నామని మంత్రి చెప్పారు. 1500 టాయిలెట్స్ బీసీ స్కూళ్లలో రెడీ అవుతున్నాయని అన్నారు. భావితరాల భవిష్యత్తు కోసం మంచి రాజధాని నిర్మిస్తున్నామని తెలిపారు.

THARANGALU DAILY NEWS
బుధవారం, 13 మే, 2026
జాతీయ దిన పత్రిక
తరంగాలు

## శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

- పంచముఖ ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు
- ఆలయ అర్చకులు- పర్వతపు శివప్రసాద్ శాస్త్రి

**నర్సంపేట ప్రతినిధి, మే :12( తరంగాలు)**





నర్సంపేట నియోజకవర్గం ఖానాపురం మండల కేంద్రంలో హనుమజ్జయంతి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో స్వామివారికి ప్రాత: కాలం నుండి విశేషంగా పంచామృత ఫలాభిషేకం, చందన పూజ, ఆకు పూజ నిర్వహించి ఆంజనేయ స్వాములచే, భక్తులచే ఏకవింశతి (21) మార్లు హనుమాన్ చాలీసా పారాయణం వైభవంగా నిర్వహించి స్వాములకు ఇరుముడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాలదారులు 41 రోజులు కఠిన దీక్షలు చేసి ఇరుముడి కట్టుకొని స్వాములు భద్రాచలం రామాలయానికి బయలుదేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్వాములు తౌడోజు రాము, యాకన్న, పూర్ణచందర్, రమేష్, చంద్రారెడ్డి, రాజు, గౌతమ్, ఆదిత్య, రాకేష్, శశి మరియు హనుమాన్ భక్తులు, స్థానిక సర్పంచ్ దాసరి రమేష్, నూనెల కుమారస్వామి, వల్లెపు శ్రీను, మచ్చిక అశోక్, మల్లం రమేష్, గ్రామ ప్రజలు, మహిళ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## రైతులను ఆర్థికంగా బలోపేతం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- ఎఎంసి వైస్ చైర్మన్ - శాఖమూరి హరిబాబు
- ఆత్మ డివిజన్ చైర్మన్-యడ్ల బిక్షం రెడ్డి



**నర్సంపేట ప్రతినిధి, మే :12( తరంగాలు)**

నర్సంపేట నియోజకవర్గం ఖానాపురం మండలం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు ప్రభుత్వ సబ్సిడీ యంత్రాలను, వ్యవసాయ పరికరాలను అందజేసి రైతులను ఆర్థికంగా బలోపేతం చేయడమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యమని, స్థానిక శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆశయమని నర్సంపేట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు మండల రైతులకు తెలియజేశారు. ఆత్మ డివిజన్ చైర్మన్ యడ్ల బిక్షం రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం నుండి మంజూరైన పవర్ టిల్లర్ లను మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో లబ్ధిదారులు రాగంపేట గ్రామానికి చెందిన కాట రాజు, ఎలగందుల దేవేందర్, ఎర్రబెల్లి హేమలత లకు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ పవర్ టిల్లర్ ఖరీదు2 లక్షల10 వేల రూపాయలు కాగా 50% సబ్సిడీతో 1 లక్ష 5 వేల రూపాయలకే అందించడం జరుగుతుందని మండల పరిధిలోని రైతులు కోరుకుంటే తప్పనిసరిగా అందించడం జరుగుతుందని మండల రైతులు ఈ సదవకాశాన్ని ఉపయోగించుకోవాలని తెలిపారుఈ కార్యక్రమంలో రాగంపేట సర్పంచ్ ఎలగందుల రాజు, మండల నాయకులు దేవినేని వేణుగోపాల్ రావు, మైనారిటీ మండల అధ్యక్షుడు ఎస్.కె ముస్తఫా, నాయకులు రాజేశ్వరరావు, కావటి రమేష్, ఖానాపురం క్లస్టర్ వ్యవసాయ శాఖ విస్తరణ అధికారి కె. చందన, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన..

- మైనర్‌లు వాహనాలు నడిపితే కఠినమైన చర్యలు తీసుకుంటాం
- ఎస్ హెచ్ ఓ - గుగులోతు రామ్మోహన్



**తరంగాలు, మే :12, నర్సంపేట నియోజకవర్గ ప్రతినిధి**

ఖానాపురం మండల కేంద్రంలో స్థానిక పోలీస్ స్టేషన్లో వాహనదారులకు రోడ్డు భద్రత పై ఎస్ హెచ్ ఓ రామ్మోహన్ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఎస్సై రామ్మోహన్ మాట్లాడుతూ టూవీలర్ వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, ఫోర్ వీలర్ వాహనదారులు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, మైనర్లు వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ప్రజలకు తెలిపారు. మరియు ప్రజలకు, స్థానిక నాయకులకు, వాహనదారులకు రోడ్డు భద్రతా పరమైన పలు విషయాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది సుమన్, హెడ్ కానిస్టేబుల్ రమేష్, ఇంచార్జ్ విజయ్, అక్షయ్ పాల్గొన్నారు.

# చారిత్రక శివాలయాన్ని కూల్చిన వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి...

- గుప్తనిధుల కోసమే శివాలయాన్ని కూల్చారు... వెంటనే నిధులను రికవరీ చేయాలి.
- ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించాలి.
- స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన - మండల బి.ఆర్.ఎస్ శ్రేణులు

**నర్సంపేట నియోజకవర్గ ప్రతినిధి, మే :12( తరంగాలు)**




నర్సంపేట నియోజకవర్గం ఖానాపురం మండలం బి.ఆర్.ఎస్ శ్రేణులు మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకట నరసయ్య, నియోజకవర్గ కన్వీనర్ తక్కల్లపల్లి రవీందర్ రావు, మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, మాజీ ఏఎంసీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, మాజీ జెడ్పిటిసి బాలు నాయక్, బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు మాట్లాడుతూ చారిత్రక శివాలయాన్ని కూల్చి గుప్త నిధులను మాయం చేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని స్థానిక పోలీస్ స్టేషన్ లో బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు ఎస్సై రామ్మోహన్ కు లిఖిత పూర్వక ఫిర్యాదు చేయడం జరిగింది. అనంతరం నాయకులు మాట్లాడుతూ అశోక్ నగర్ గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి సంబంధించిన అనువైన స్థలం కావలసినంత ఉండగా చారిత్రక గుడి శివాలయాన్ని కూల్చి గుడి కింద సుమారు 24 అడుగుల లోతు భారీ గొయ్యి తవ్వడం ముమ్మాటికి గుప్తనిధుల వేట కోసమే అనేది బలమైన సాక్ష్యంగా కనిపిస్తున్నదని, ప్రభుత్వ అధికారుల ఎండోమెంట్, ఆర్కియాలజీ డిపార్ట్మెంట్ అధికారుల అనుమతి లేకుండా అర్ధరాత్రి గుడిని కూల్చడం నిధుల



దోపిడీ కోసమేనని గతంలో దేవాదాయ భూమిగా ఉన్న స్థలాన్ని ఈరోజు కావాలని కుట్రపూరితంగా ప్రభుత్వ స్థలంగా మార్చడంలోనే కుట్ర దాగి ఉన్నదని, సంబంధిత ఆర్కియాలజీ, ఎండోమెంట్ శాఖల అనుమతులు లేకుండా గుడిని కూలగొట్టిన వారి పైన తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, ఆలయ కూల్చివేతకు ప్రత్యక్షంగా, పరోక్షంగా కారకులైన అధికారులను, నాయకులను, మరియు ఆలయ కూల్చివేతలో వాడినటువంటి మిషన్లను, వాటికి సంబంధించిన ఓనర్ లను, మరియు డ్రైవర్లను, కాంట్రాక్టర్ మీద విచారణ జరిపి నేరస్తులను గుర్తించి వారికి శిక్ష పడే విధంగా చర్యలు తీసుకొని చోరీ చేయబడిన చారిత్రక గుప్త నిధుల సంపదను రికవరీ చేయాలని మండల బి.ఆర్.ఎస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కోఆర్డినేటర్, మండల పార్టీ అధ్యక్షులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, మాజీ ఎంపీపీ, మాజీ జెడ్పిటిసి, మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు, మండల నాయకులు, క్లస్టర్ బాధ్యులు, అనుబంధ సంఘాల నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్లలో నిర్లక్ష్యాన్ని సహించేది లేదు

- క్షేత్రస్థాయిలో పర్యటించి కొనుగోళ్లను నిరంతరం పర్యవేక్షించాలి
- ధాన్యం కొనుగోళ్లలో సమస్యలు తలెత్తితే పూర్తి బాధ్యత కలెక్టర్లదే
- గన్ని బ్యాగులు, హమాలీలు, రవాణా సదుపాయాలు అందుబాటులో ఉంచాలి
- ఒప్పందం మేరకు వాహనాలు సమకూర్చని కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు
- జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




**మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, మే.12, తరంగాలు:**

రాష్ట్రంలో వరి ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు,ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్,జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, సీతక్క, ఎంపీ వేమ్ నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి కొనుగోళ్ల పురోగతిని సమీక్షించారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు. కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ కొనుగోలు కేంద్రాల నిర్వహణను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. గన్ని బ్యాగులు, హమాలీలు, తూకం యంత్రాలు తదితర అవసరమైన సదుపాయాలు సమృద్ధిగా అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు.కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు గోదాములకు తరలించాలని, రవాణాకు అవసరమైన లారీలను అందుబాటులో ఉంచాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఒప్పందం మేరకు



వాహనాలు సమకూర్చని కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సూచించారు.అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం తడవకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. గోదాముల కొరత ఉన్న ప్రాంతాల్లో రైతు బజార్లు, ఫంక్షన్ హాల్స్ తదితర భవనాలను తాత్కాలిక నిల్వ కేంద్రాలుగా వినియోగించాలని సూచించారు.మొక్కజొన్న పంట అధికంగా పండే జిల్లాల్లో ప్రత్యేక దృష్టి పెట్టాలని, రైతులకు ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా సమన్వయంతో పనిచేయాలని ముఖ్యమంత్రి తెలిపారు. అవసరమైన చోట పోలీస్ శాఖ సహకారంతో కొనుగోలు ప్రక్రియను సాఫీగా నిర్వహించాలని సూచించారు.ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్లలో ఎక్కడైనా సమస్యలు తలెత్తినా పూర్తి బాధ్యత సంబంధిత జిల్లా కలెక్టర్లదేనని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కొనుగోళ్ల పురోగతిపై ఎప్పటికప్పుడు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి నివేదికలు పంపించాలని ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మహబూబాబాద్ జిల్లా ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్,పాల్గొన్నారు.వీడియో కాల్ కాన్ఫరెన్స్ అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వరి ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్లలో ఎలాంటి జాప్యం, ఇబ్బందులు తలెత్తకుండా ఇకముందు ప్రతి కొనుగోలు కేంద్రానికి ప్రత్యేక అధికారులను నియమించి తగిన చర్యలు తీసుకోవాలని. గన్ని బ్యాగులు, హమాలీలు, రవాణా వాహనాలు సమృద్ధిగా అందుబాటులో ఉండేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు గోదాములకు తరలించేలా ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగాలని,అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం తడవకుండా తగిన రక్షణ చర్యలు చేపడుతున్నామని, అవసరమైన చోట తాత్కాలిక నిల్వ సదుపాయాలు ఏర్పాటు చేయాలని. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాలను నిరంతరం పర్యవేక్షిస్తూ ధాన్యం, మొక్కజొన్న సేకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసేలా జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేసి దాన్యం మొక్కజొన్నల లక్ష్యాలను నిర్ణీత సమయంలోగా పూర్తిచేయడం కు సిద్ధంగా ఉండాలన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.అనిల్ కుమార్, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డి సి ఓ వెంకటేశ్వర్లు, డీఎస్ఓ రమేష్, డిఎం సివిల్ సప్లై నరసింహారావు, డిఏఓ సరిత, డిఎం మార్కెటింగ్ వెంకటేశ్వర్లు, మెప్మా డీసీఎం విజయ, ఎంవిఐ సాయి చరణ్, మార్క్ఫెడ్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# హజారత్ నాగుల్ మీరా మౌలా చాన్ దర్గాలో "మే "పుష్పాలు



**ఇల్లందు ప్రతినిధి మే 12, ( తరంగాలు):**
ఇల్లందు పట్టణ సమీపంలోని సత్యనారాయణపురం అటవీ ప్రాంతంలో ఉన్న, హజరత్ నాగుల్ మీరా మౌలాచాన్ దర్గాలో మే పుష్పం పూదోటగా విరబూసింది, దాదాపుగా 100 మే పుష్పాలు భక్తులను ఆహ్లాదంగా అలరిస్తున్నాయి. కేవలం మే మాసంలో పుష్పించే ఈ పుష్పాల పూదోట పెంపకం వెనుక 35 సంవత్సరాల శ్రమ ఫలితం ఉంది. హజరత్ నాగుల్ మీరా దర్గాలో ఎన్నో పూదోటలు మల్లె కాగడ, మల్లె, కనకాంబరం, చామంతి తదితర పూల వనాలతో పాటు పలు రకాల ఫల వృక్షాలు భక్తులకు ఆహ్లాదం పంచుతున్నాయి. ఈ క్రమంలోనే విరబూసిన మే పుష్పాలు అద్భుతంగా అలరిస్తున్నాయి.

# జనగణన ప్రక్రియ ప్రారంభం



**ఇల్లందు ప్రతినిధి మే 12, ( తరంగాలు) :**
జన గణన అనేది దేశ అభివృద్ధికి ఎంతో ముఖ్యమైన ప్రక్రియ అని, ప్రజల సంఖ్య, విద్య, ఉపాధి, నివాస పరిస్థితి వంటి వివరాలను సేకరించడం ద్వారా ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయగలమన్నారు. మంగళవారం 22వ వార్డులో కౌన్సిలర్ కొర్లపాటి శివ కిరణ్ పాల్గొని జనగణన సర్వే మే 11 నుండి జూన్ 9 వరకు జరుగుతుందని, 22వ వార్డు ను జన గణనలో మూడు బ్లాకులుగా విభజించి, రోడ్డు మ్యాపులను ఏనుమేలేటర్, వార్డ్ ఆఫీసర్ లకు చూపించడం జరిగిందని తెలిపారు. ప్రతి కుటుంబం సరైన సమాచారాన్ని అందించడం వలన ప్రభుత్వ పథకాలు నిజమైన లబ్ధిదారులకు చేకూరుతాయని తెలియజేశారు. జనగణన సమయంలో ప్రజలు సహకరించాల్సిన విధానాన్ని ఇంటింటికి వచ్చే సిబ్బందికి సరైన సమాచారం ఇవ్వాలని అలాగే దేశ అభివృద్ధికి ప్రతి పౌరుడు భాగస్వామ్యం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్యూమాలేటర్ బొర్ర తులసమ్మ, వార్డ్ ఆఫీసర్ రజిని తదితరులు పాల్గొన్నారు.

# బండి సంజయ్ నీ-మంత్రి పదవి నుండి భర్తరఫ్ చెయ్యాలి - ఐద్వా




**ఇల్లందు ప్రతినిధి మే 12, ( తరంగాలు):**
కేంద్ర డిప్యూటీ హోమ్ శాఖ మంత్రిగా వున్నా బండి సంజయ్ కుమార్ కొడుకు బండి భగీరథ కరీంనగర్ లో ఓ మైనర్ బాలికపై అత్యాచారం చెయ్యడం అమానుష చర్య అని, వెంటనే అత్యాచారం చేసిన వాడిపై ఫోక్సొ చట్టం కేసు నమోదు చేసి శిక్షించాలని, అలాగే బండి సంజయ్ నీ కేంద్ర మంత్రి పదవీనుండి భర్తరఫ్ చేయ్యాలని ఐద్వా మండల కార్యదర్శి ఆలేటి సంధ్యప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం దేవులపల్లి యాకయ్య నగర్ లో పల్లి సుజాత అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వచ్చిన నుండి మహిళాలు, చిన్నారుల పై అత్యాచారాలు పెరిగాయని ఆమె ప్రభుత్వాన్ని విమర్శించారు. ప్రధాని మోడీ భేటీ పడవ్, భేటీ బచావో చెబుతుంటే సాక్షాత్తు కేంద్ర మంత్రి కొడుకు మైనర్ బాలికను అత్యాచారం చేస్తే పోలీసులు కేసు నమోదు చెయ్యక పోగ బాలిక కుటుంబ సభ్యుల పై పోలీసులు కేసు నమోదు చెయ్యడం అమానుష చర్య అని అన్నారు. ఈ దూరగతం చేసిన వాడిని శిక్షించక పోతే దేశవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమములు చెప్పడ్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమములో ఐద్వా మండల కమిటీ సభ్యులు సంతోష, కోటమ్మ, పద్మ,స్వరూప, హేమలి,రెహానా, హ్యాబిబునిస్స, అమ్మి, తదితరులు పాల్గొన్నారు.

# కేసముద్రంలో కన్నులపండువగా హనుమాన్ శోభాయాత్ర!

- జయహో ఆంజనేయ: కేసముద్రంలో మిన్నంటిన భక్తి చైతన్యం.



**కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, మే. 12, తరంగాలు:**
మంగళవారం కేసముద్రం శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం నుండి హనుమాన్ శోభాయాత్ర ఎంతో ఘనంగా ప్రారంభించడం జరిగింది ఇది శోభాయాత్రకు అధిక సంఖ్యలో హనుమాన్ స్వాములు హిందూ బంధువులు మరియు హనుమాన్ శోభాయాత్ర కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది స్వామి టెంపుల్ నుంచి దనసరి మరియు ఉప్పరపల్లి రోడ్డు మీదుగా రైల్వే ఫ్లైఓవర్ పోలీస్ సెంటర్ నుంచి అమీనాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి టెంపుల్ వరకు నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో శ్రీ భక్తభయంజన స్వామి ప్రధాన అర్చకులు శ్రవణ్ కుమార్, మరియు గుడి కమిటీ సభ్యులు హనుమాన్ శోభయాత్ర కమిటీ సభ్యులు హనుమాన్ దీక్ష అధికారులు అధిక సంఖ్యలో హిందూ బంధువులు పాల్గొనడం జరిగింది.

# జిల్లా గ్రంథాలయ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టనున్న వెన్నం శ్రీకాంత్ రెడ్డి : శుభాకాంక్షల వెల్లువ



**మహబూబాబాద్ జిల్లా,ప్రతినిధి,మే. 12,తరంగాలు:**
మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, సంవిధాన్ బచావో కమిటీ సభ్యులు వెన్నం శ్రీకాంత్ రెడ్డి, బుధవారం మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము. విద్యార్థులు, యువతకు గ్రంథాలయాలు జ్ఞాన కేంద్రాలుగా మారాలి. మీ అనుభవం, ప్రజాసేవ పట్ల ఉన్న నిబద్ధతతో జిల్లా గ్రంథాలయ వ్యవస్థ కొత్త పుంతలు తొక్కుతుందని ఆశిస్తున్నాము. సంస్కృతిని పెంచే దిశగా మీ నాయకత్వం స్ఫూర్తిదాయకంగా ఉండాలని కోరుకుంటున్నాము. యువ నాయకులు గండు కార్తీక్ గౌడ్, సామ రాజవర్ధన్ రెడ్డి, రామరాజు ఉపేందర్ పటేల్, శేషం వెంకట్ తదితరులు పాల్గొని రేపటి ప్రమాణ స్వీకారానికి మరోసారి శుభాకాంక్షలు తెలిపారు.

# తరంగాలు పత్రిక కథనానికి స్పందన

- తరంగాలు న్యూస్ ఎఫెక్ట్ : పేరుపల్లి రహదారిపై మట్టి లెవెలింగ్
- దామాల సత్యం వినతితో కదిలిన అధికారులు
- అదనపు కలెక్టర్ ఆదేశాలతో రోడ్డు పక్కల మట్టి లెవెలింగ్ పూర్తి



**ఖమ్మం జిల్లా బ్యూరో తరంగాలు న్యూస్ మే 12**
సింగరేణి మండలం నుంచి పేరుపల్లి వెళ్లే ప్రధాన రహదారిపై రోడ్డు ఇరువైపులా మట్టి లెవెలింగ్ చేయకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం "తరంగాలు" పత్రిక ద్వారా అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ అంశంపై జిల్లా అదనపు కలెక్టర్ శ్రీజ వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దామాల సత్యం సోమవారం గ్రీవెన్స్ కార్యక్రమంలో అదనపు కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. దీనిపై స్పందించిన అధికారులు రహదారి ఇరువైపులా మట్టి లెవెలింగ్ పనులు చేపట్టి పూర్తి చేశారు. రోడ్డు పక్కల ప్రమాదకర పరిస్థితులు తొలగిపోవడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. సమస్యను వేగంగా పరిష్కరించిన అధికారులకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

# పాత పద్ధతిని కొనసాగించాలి

- రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య




**జఫర్గడ్ ప్రతినిధి, మే 12,(తరంగాలు):**
పాత మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి పథకాన్ని కొనసాగించాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య పేర్కొన్నారు. మండలంలోని తిమ్మాపురం గ్రామంలో ఉపాధి పథకంలో పనిచేస్తున్న కార్మికులను సందర్శించి మాట్లాడుతూ కొత్తగా ప్రవేశపెట్టిన ఉపాధి చట్టం వల్ల కార్మికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తెలియజేశారు. ఉపాధి హామీ కూలీల సమస్యను వెంటనే పరిష్కరించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వి బి జి రాంజీ పథకాన్ని రద్దుచేసి, మహాత్మ గాంధీ గ్రామీణ ఉపాధి చట్టాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. రెండు ఫోటోల విధానాన్ని రద్దు చేయాలని, కూలీలందరికీ బీమా సౌకర్యం కల్పించాలని సంవత్సరానికి 200 రోజుల పని ఇవ్వాలని కోరారు. రోజుకు 600 రూపాయల కూలి చెల్లించాలని, పని ప్రదేశాల్లో అన్ని మౌలిక సౌకర్యాలు కల్పించాలన్నారు. పనిముట్లను ప్రభుత్వమే అందించాలని డిమాండ్ చేశారు. వామపక్షాల కృషితో ఏర్పడిన మహాత్మా గాంధీ ఉపాధి చట్టాన్ని నిర్వీర్యం చేసే అందుకే కేంద్ర ప్రభుత్వం గత 12 ఏళ్లుగా ప్రయత్నాలు చేసిందని విమర్శించారు. చట్టాన్ని పూర్తిగా రద్దు చేస్తే కార్మికుల నుంచి తీవ్ర వ్యతిరేకత వస్తుందని భావించి. బడ్జెట్లో నిధులు తగ్గిస్తూ చివరకు చట్టానికి పేరు మార్చి రాంజీ పేరుతో అమలు చేస్తున్నారని ఆరోపించారు. ఉపాదామి చట్టానికి అధిక నిధులు కేటాయించాలని కోరారు. పెండింగ్ లో ఉన్న ఉపాధి హామీ బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎండాకాలంలో పని ప్రదేశాల్లో తాగునీరు, నీడ వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్ర కేశవులు, నీరటి ఎల్లయ్య, గుండె యాదయ్య ,చిక్కుడు నాగయ్య, యాతం పరిశి ,గొడుగు సాయిలు, యాతం సారమ్మ, ఇంతలా నాగమ్మ, గుండె కొమురమ్మ ,జల్లెల్ల అనిత, లావణ్య,కుడిమాల భాగ్యమ్మ, పారిజాతం,యాతం శీను, రజిత, కుడిమాల పద్మ, తదితరులు పాల్గొన్నారు.

# కరెంటు స్తంభాల వైర్లను దొంగిలించిన దొంగలు



**ఇల్లందు ప్రతినిధి మే 12, ( తరంగాలు):**
ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం పాటిమీద గుంపు గ్రామంలో, తిమ్మరావు పేట మెయిన్ రోడ్డు పక్కన ఉన్న 10 కరెంటు స్తంభాలకు ఉన్న మెయిన్ లైన్ కరెంటు వైర్లు ను గుర్తు తెలియని వ్యక్తులు,15 మంది రైతులకు సంబంధించిన సుమారు 3 లక్షల రూపాయల కరెంటు వైర్లను దోచుకొని పోయారని రైతులు తెలిపారు. కారేపల్లి పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయడం జరిగిందని పేర్కొన్నారు. వాళ్లను పట్టుకునే విధంగా చర్యలు చేపట్టి న్యాయం చేయాలని రైతులు కోరారు.



# కేసముద్రం డిగ్రీ కళాశాలలో ఘనంగా విద్యా వారోత్సవాలు

- ప్రతిభ చాటిన విద్యార్థులకు అభినందనలు



కేసముద్రం గవర్నమెంట్ డిగ్రీ కళాశాల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక99 భాగంగా మంగళవారం విద్యా వారోత్సవాలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ డాక్టర్ డి.రాజు, అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి కేసముద్రం మున్సిపల్ చైర్ పర్సన్ బానోత్ సునీత వెంకన్న, మరియు వైస్ చైర్పర్సన్ అల్లం రామా నాగేశ్వర్ రావు హాజరు అయ్యారు. మున్సిపల్ చైర్ పర్సన్ సునీత వెంకన్న, మాట్లాడుతూ విద్యార్థుల యొక్క అభివృద్ధి మరియు నైపుణ్యాల గురించి మాట్లాడుతూ జిజ్ఞాస స్టూడెంట్స్ స్టడీ ప్రాజెక్టు రాష్ట్రస్థాయికి ఎంపికైనఅయిన విద్యార్థులను అభినందించారు అలాగే వ్యాసరచన పోటీలో రాష్ట్రస్థాయిలో రెండో బహుమతి పొందిన విద్యార్థి సుప్రియను వారు అభినందించారు. వైస్ చైర్ పర్సన్ అల్లం రామ నాగేశ్వర్ రావు,మాట్లాడుతూ విద్యార్థులలో ఉన్న నైపుణ్యాలను వెలికి తీయడంలో అధ్యాపకులు ఎంతో కృషి చేస్తున్నారని విద్యార్థుల యొక్క అభివృద్ధికి పాటుపడి విద్యార్థులు అనుకున్న లక్ష్యాలను సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని గొప్ప స్థాయిలో విద్యార్థులు ఉంటూ అధ్యాపకులకు,కళాశాలకు మరియు తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తేవాలని మంచి క్రమశిక్షణ కలిగి విద్యార్థులు ఉండాలని వారు సూచించారు.

# తెలంగాణ గౌడ యువజన సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా కత్తి చిరంజీవి గౌడ్



**వర్ధన్నపేట ప్రతినిధి, మే 12, తరంగాలు :**
తెలంగాణ గౌడ యువజన సంఘం వరంగల్ జిల్లా (రూరల్) నూతన అధ్యక్షుడిగా వర్ధన్నపేట మండలం, చెన్నారం గ్రామానికి చెందిన కత్తి చిరంజీవి గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గట్టు నరేష్ గౌడ్ అధికారిక నియామక పత్రాన్ని జారీ చేశారు. గౌడ యువతను సంఘటితం చేయడంలో చిరంజీవి గౌడ్ చేస్తున్న కృషిని గుర్తించి రాష్ట్ర కమిటీ ఈ బాధ్యతలను అప్పగించింది. రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు, జిల్లాలో సంఘం బలోపేతానికి, కుల బాంధవుల సమస్యల పరిష్కారానికి చిరంజీవి గౌడ్ నాయకత్వం దోహదపడుతుందని రాష్ట్ర కమిటీ ఆశాభావం వ్యక్తం చేసింది. గౌడ జాతి అభ్యున్నతికి ఆయన నిరంతరం శ్రమిస్తారని రాష్ట్ర నాయకత్వం విశ్వాసం వ్యక్తం చేసింది. జాతి సమస్యలపై రాజీలేని పోరాటం: కత్తి చిరంజీవి గౌడ్ ఈ సందర్భంగా వరంగల్ జిల్లా (రూరల్) అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన కత్తి చిరంజీవి గౌడ్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఈ కీలక బాధ్యతను అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు గట్టు నరేష్ గౌడ్ కు మరియు రాష్ట్ర కమిటీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడు గట్టు నరేష్ గౌడ్ గౌడ జాతికి చేస్తున్న సేవలను ఆదర్శంగా తీసుకుని జిల్లాలో ముందుకు సాగుతాను. అతి త్వరలోనే జిల్లా వ్యాప్తంగా ఉన్న ఉత్సాహవంతులైన గౌడ యువకులతో పూర్తిస్థాయి జిల్లా కమిటీని ఏర్పాటు చేస్తాను. జిల్లాలోని గీత కార్మికులు ఎదుర్కొంటున్న వృత్తిపరమైన సమస్యలపై, అలాగే గౌడ జాతి హక్కుల సాధన కోసం క్షేత్రస్థాయిలో పోరాడుతానుజిల్లాలోని ప్రతి గ్రామంలో గౌడ యువతను ఒక్కతాటిపైకి తెచ్చి, సామాజికంగా మరియు రాజకీయంగా ఎదిగేలా చైతన్యపరుస్తాను. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర కమిటీ సభ్యులకు, జిల్లా కుల బాంధవులకు, మిత్రులకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. చిరంజీవి గౌడ్ నియామకం పట్ల వరంగల్ జిల్లాలోని గౌడ సంఘం నాయకులు మరియు యువత హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలుపుతున్నారు.

THARANGALU DAILY NEWS
బుధవారం, 13 మే , 2026
జాతీయ దిన పత్రిక
తరంగాలు

## లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ జఫర్గడ్ దుప్పట్ల పంపిణీ



**జఫర్గడ్ ప్రతినిధి, మే 12,(తరంగాలు):**
తమ వృత్తిని పరమావధిగా ఎంచుకున్న యాదవులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ చేశామని లైన్స్ క్లబ్ అధ్యక్షుడు మామిడాల పూర్ణచందర్ తెలిపారు. అదేవిధంగా జఫర్గడ్ మండలం వడ్డే గూడెం లోని యాదవులకు మరియు ప్రజలకు ఉద్దేశించి లైన్స్ క్లబ్ చేపట్టిన పర్యావరణంలో భాగంగా ఇంకుడు గుంతల కార్యక్రమం గురించి ప్రజలను ఉద్దేశించి సెకండ్ వైస్ ప్రెసిడెంట్ మంచాలు ఎల్లయ్య మాట్లాడుతూ మీ ఇంటి నీరు మీ ఇంటిలోనే ఇంకెలా మీ ఇంటి పై పడ్డ వాన నీరు మీ ఇంట్లోనే ఇన్కే లా ఇంకుడు గుంత ఏ విధంగా నిర్మాణం చేసుకోవాలి అని లైన్స్ క్లబ్ కరపత్రాలు అందజేయడం జరిగింది.మంచాలు ఎల్లయ్య అవగాహన కల్పించారు అదేవిధంగా జఫర్గడ్ లో కూడలిలో అంగడి ప్రాంతంలో చిరువ్యాపారాలు చేసుకుంటున్న వారికి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గొడుగుల పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సెక్రెటరీ అంచూరీ యుగంధర్, జి ఎల్ టి కోఆర్డినేటర్ రోడ్డ రాజు, ఎల్ ఈ ఓ కోఆర్డినేటర్ బై వెంకటేశ్వర్లు మార్కెటింగ్ మేనేజర్ బోనగిరి శ్రవణ్ కుమార్, బజ్జూరి సంతోష్ కుమార్, పాలకుర్తి నాగార్జున్ గ్రామస్తులు మంచాల అనిల్, యాదవ సంఘం నాయకులు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం సహించం : సీఎం రేవంత్ రెడ్డి



**భద్రాద్రి జిల్లా బ్యూరో తరంగాలు న్యూస్ మే 12**
రాష్ట్రంలో వరి ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్లను వేగవంతంగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. గన్ని బ్యాగులు, హమాలీలు, తూకం యంత్రాలు, రవాణా వాహనాలు సమృద్ధిగా అందుబాటులో ఉంచాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే గోదాములకు తరలించాలని ఆదేశించారు. ఒప్పందం మేరకు వాహనాలు సమకూర్చని కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం తడవకుండా రక్షణ చర్యలు చేపట్టాలని, అవసరమైతే తాత్కాలిక నిల్వ కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. కొనుగోళ్లలో ఎక్కడైనా సమస్యలు తలెత్తితే పూర్తి బాధ్యత జిల్లా కలెక్టర్లదేనని సీఎం స్పష్టం చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి కలెక్టర్ అంకిత్ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొని జిల్లాలో కొనుగోళ్లను వేగవంతంగా పూర్తి చేస్తామని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక అధికారులను నియమించి కొనుగోలు కేంద్రాలను నిరంతరం పర్యవేక్షిస్తామని చెప్పారు.

## వరుస ఫ్లాపులతో ముందు జాగ్రత్త

- రెమ్యూనరేషన్ భారీగా తగ్గించుకున్న రవితేజ

మాస్ మహారాజా రవితేజ గత కొంతకాలంగా బాక్సాఫీస్ వద్ద సరైన విజయాన్ని అందుకోలేక ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. ఒకప్పుడు వరుస హిట్లతో టాలీవుడ్‌లో తనకం టూ ప్రత్యేక మార్కెట్‌ను సృష్టించుకున్న రవితేజ, ఇప్పుడు వరుస పరాజయాల తో కెరీర్‌లో వైఫల్య దశను ఎదుర్కొంటున్నారు. ఇటీవల విడుదలైన సినిమాలు ప్రేక్షకులను ఆశించిన స్థాయిలో ఆకట్టుకోకపోవడంతో, ఆయన తన తదుపరి ప్రాజెక్టుల విషయంలో చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తున్నట్లు సినీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. ఇప్పటివరకు కమర్షియల్ ఎంటర్‌టైనర్స్‌తో ప్రేక్షకులను అలరించిన రవితేజ, ఇప్పుడు మార్కెట్ పరిస్థితులను బట్టి తన నిర్ణయాల్లో మార్పులు చేస్తున్నారని తెలుస్తోంది. ముఖ్యంగా రెమ్యూనరేషన్ విషయంలో ఆయన తీసుకున్న తాజా నిర్ణయం చిత్రసీమలో హాట్ టాపిక్‌గా మారింది. ఒకప్పుడు సినిమా కోసం రూ.25 కోట్ల వరకు పారితోషికం తీసుకున్న రవితేజ, ప్రస్తుతం తన రెమ్యూనరేషన్‌ను రూ.15 కోట్లకు తగ్గించుకున్నారని ప్రచారం. నిర్మాతలపై అదనపు భారం పడకుండా ఉండాలనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నారని టాలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి. వరుస డిజాస్టర్ల తర్వాత మార్కెట్‌లో తన స్థాయిని మళ్లీ నిలబెట్టు కోవాలంటే ముందుగా మంచి విజయాన్ని అందుకోవాల్సిన అవసరం ఉందని రవితేజ భావిస్తున్నారట. అందుకే ప్రస్తుతం కథల ఎంపికలో కూడా ఆయన చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది. ఇక ప్రస్తుతం రవితేజ నటిస్తున్న తాజా చిత్రం 'ఇరుముడి' పై ఇండస్ట్రీలో మంచి ఆసక్తి నెలకొంది. దర్శకుడు శివ నిర్వాణ తెరకెక్కిస్తున్న ఈ సినిమా రవితేజ కెరీర్‌లో పూర్తిగా భిన్నమైన ప్రయత్నంగా చెబుతున్నారు. ఇప్పటివరకు ఎక్కువగా మాస్, కామెడీ, యాక్షన్ ఎంటర్‌టైనర్స్ చేసిన రవితేజ, ఈసారి థ్రిల్లర్ జానర్‌ను ఎంచుకోవడం అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది. 'ఇరుముడి' సినిమా కథ, ట్రీట్‌మెంట్, రవితేజ పాత్ర పూర్తిగా కొత్తగా ఉండబోతున్నాయని సమాచారం. ఈ సినిమా విజయమే ఇప్పుడు ఆయన కెరీర్‌కు చాలా కీలకంగా మారింది. ఒకవేళ ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద భారీ విజయం సాధిస్తే రవితేజ మళ్లీ ఫామ్‌లోకి రావడం ఖాయమని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు.

# నీట్ లీకేజీకి బీజేపి దే భాధ్యత

- కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యంతో విధ్యార్థుల జీవితాలు చిన్నాభిన్నం
- 22 లక్షల మంది జీవితాలతో కేంద్ర ప్రభుత్వం చెలగాటం
- విధ్యార్థుల కఠోర శ్రమను వృధా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి
- యువజన కాంగ్రెస్ పార్టీ, నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ కుల్ల యాకాంతం



**వర్ధన్నపేట ప్రతినిధి, మే 12,తరంగాలు :** కేంద్ర ప్రభుత్వం నీట్ పరీక్ష ను రద్దు చేయడంపై యువజన కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు,నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ కుల్ల యాకాంతం ఆగ్రహం వ్యక్తంచేశారు. దాదాపు 22 లక్షల మందికిపైగా విద్యార్థులు పడిన కష్టం, వారు కన్న కలలు బీజేపీ సారధ్యంలోని అవినీతి వ్యవస్థవల్ల ఛిన్నాభిన్నమయ్యాయని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు కుల్ల యాకాంతం మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ ప్రకటనలో యాకాంతం మాట్లాడుతూ 'నీట్ పరీక్ష రద్దయ్యింది. దేశవ్యాప్తంగా 22 లక్షల మందికిపైగా విద్యార్థుల కఠోర శ్రమ, త్యాగాలు, కలలు ఛిన్నాభిన్నమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లల చదువు కోసం కొందరి తల్లిదండ్రులు రుణాలు తీసుకున్నారు. కొందరు తల్లులు తమ నగలు అమ్ముకున్నారు. లక్షలాది మంది విద్యార్థులు ఈ పరీక్ష కోసం ఎన్నో రాత్రులు మేల్కొని ఉండి చదివారు. అందుకు వారికి దక్కిన ప్రతిఫలం ఏమిటంటే.. పేపర్ లీకేజీలు, ప్రభుత్వ నిర్లక్ష్యం, విద్యా వ్యవస్థలో వ్యవస్థీకృతమైన అవినీతి. ఇది కేవలం వైఫల్యం కాదు. దేశ యువత భవిష్యత్తుపై జరిగిన నేరం. ప్రతిసారి పేపర్ మాఫియా ఎలాంటి శిక్షలేకుండా తప్పించుకు తిరుగుతుంటే.. నిజాయతీపరులైన విద్యార్థులు శిక్ష అనుభవిస్తున్నారని యాకాంతం పేర్కొన్నారు. ఇప్పుడు అదే లక్షలాది మంది విద్యార్థులు మరోసారి అదే మానసిక ఒత్తిడి, ఆర్థికపరమైన భారం, అస్థిరతను భరించాల్సి వస్తోందని యాకాంతం మండిపడ్డారు. ఒకరి తలరాతను వారి శ్రమతో కాకుండా డబ్బు, పలుకుబడితో నిర్ణయిస్తుంటే ఇక విద్యకు నిజమైన అర్థం ఏముంటుందని ప్రశ్నించారు. ప్రధాని మోదీ చెబుతున్న 'అమృత్ కాలం' ఇప్పుడు 'విష కాలం' గా మారిందని ఎద్దేవా చేశారు. నీట్-యూజీ పేపర్ లీక్ వ్యవహారం తీవ్ర దుమారం రేపడంతో ఈ నెల 3న జరిగిన పరీక్షను ఎన్టీఏ రద్దు చేసింది. ఈ రద్దుపై పలు పార్టీల నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం కష్టపడి చదివే విధ్యార్థులతో పాటు ప్రధానంగా గ్రామీణ ప్రాంత విద్యార్థుల జీవితాలపై తీవ్ర ప్రభావం చూపుతుందని యాకాంతం ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం నీట్ లీకేజీపై విచారణ చేయడమే గాక కారకులపై కఠిన చర్యలు తీసుకోవాలని 'కుల్ల యాకాంతం డిమాండ్ చేశారు.

# కొండగట్టు అంజన్నను దర్శించుకున్న మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్





జగిత్యాల ప్రతినిధి,మే12, తరంగాలు : హనుమాన్ జయంతిని పురస్కరించుకొని జగిత్యాల జిల్లా ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొండగట్టు ఆంజనేయ స్వామివారిని కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ మంగళవారం ప్రత్యేక దర్శనం చేసుకున్నారు.ఈ సందర్భంగా వారు శ్రీ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహా మండపంలో ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వచనం చేసి, తీర్థ ప్రసాదాలు అందజేశారు.అనంతరం శ్రీశైలం గౌడ్ తనయుడు కూన కృష్ణ గౌడ్ హనుమాన్ మాలవిరమణ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# హమాలీలకు అండగా నిలిచిన జఫర్ ఘడ్ లయన్స్ క్లబ్

- దివీటిపల్లిలో దుప్పట్ల పంపిణీ.
- ఎండల నుంచి రక్షణకు టెంట్లు
- తాగునీటి సదుపాయాలు కల్పించాలని సూచన.



**జఫర్ ఘడ్,మే 12,తరంగాలు ప్రతి నిది:**
కష్టజీవులైన హమాలీల సంక్షేమానికి సామాజిక సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ జఫర్గడ్ ప్రతినిధులు పేర్కొన్నారు. వర్ధన్నపేట మండలం దివీటిపల్లి గ్రామంలో నూతనంగా ప్రారంభించిన పి ఎ సి యస్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా లయన్స్ క్లబ్ జఫర్గడ్ ఆధ్వర్యంలో హమాలీలకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎల్ సి ఐ ఎఫ్ కోఆర్డినేటర్ కర్క నరసింహారెడ్డి మాట్లాడుతూ, మండుతున్న ఎండల్లో కష్టపడుతున్న హమాలీల ఆరోగ్యం దృష్ట్యా వారికి తాగునీటి సదుపాయం, నీడ కోసం టెంట్లు, విశ్రాంతి ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఉందన్నారు. కూలీల సంక్షేమం కోసం ప్రతి సంస్థ బాధ్యతగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ మామిడాల పూర్ణచందర్ మాట్లాడుతూ, సమాజ సేవే లయన్స్ క్లబ్ ప్రధాన లక్ష్యమని, అవసరమైన చోట సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. హమాలీలకు దుప్పట్లు అందజేసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెకండ్ వైస్ ప్రెసిడెంట్ మంచాల ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శి లయన్ అంచూరి యుగంధర్, జి ట్ ఓ కోఆర్డినేటర్ రొడ్డ రాజు, ఎల్ ఈ ఓ కోఆర్డినేటర్ బైరి వెంకటేశ్వర్లు, పి ఆర్ ఓ భువనగిరి శ్రవణ్ కుమార్, క్లబ్ ప్రతినిధులు బజ్జూరి సంతోష్ కుమార్, పాలకుర్తి నాగార్జున్ పాల్గొన్నారు. అలాగే సి ఎ సి యాస్ సెక్రటరీ వెంకన్న, ఐ కే పి సెంటర్ ఇన్‌చార్జ్ కందిక రాజు, దివీటిపల్లి వార్డు సభ్యుడు కంజర్ల దయాకర్, రైతులు గోపాల్, యాదవ రెడ్డి, రామ్ రెడ్డి తదితరులు, గ్రామస్తులు హాజరయ్యారు.కార్యక్రమంలో హమాలీలు లయన్స్ క్లబ్ సేవలను అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.